జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# ఆర్టీసీ ప్రభుత్వ విలీనంపై ఏపీలో 'టీజేఎంయూ' క్షేత్రస్థాయి అధ్యయనం

**-విజయవాడలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎండీలతో భేటీ**
**-విలీనం తర్వాత ఉద్యోగుల స్థితిగతులపై ఆరా**
**-జూన్ 2న తెలంగాణలో విలీన తేదీని ప్రకటించాలని డిమాండ్**







**జర్నలిస్ట్ డైరీ పరిగి (మే 07)**
తెలంగాణలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై అధ్యయనం చేయడానికి ఆర్టీసీ టీజేఎంయూ (తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్) బృందం గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వెళ్ళింది. యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ బృందం విజయవాడలోని ఆర్టీసీ హెడ్ ఆఫీసులో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ నారాయణ, ఎండీ సుబ్రహ్మణ్యం మరియు ఉన్నతాధికారులను ప్రత్యేకంగా కలిసింది.

**విలీనంపై లోతైన అధ్యయనం:**
ఏపీలో 2020 జనవరి 1 నుండి ఆర్టీసీని ప్రజా రవాణా శాఖగా విలీనం చేసిన తర్వాత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పరిస్థితులపై ఈ బృందం లోతుగా చర్చించింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అందుతున్న పే స్కేల్స్, అలవెన్సులు. ఉద్యోగ భద్రత, సర్వీస్ ప్రొటెక్షన్, సీనియార్టీ అంశాలు. వైద్య సదుపాయాలు (హెల్త్ స్కీం), పెన్షన్ విధానం, ఎస్ఆర్బీఎస్, ఎస్బీటీ అమలు.

మహిళా ఉద్యోగుల హక్కులు, పని గంటలు మరియు ఓటీ లెక్కింపు విధానం. ఈ సందర్భంగా ఏపీలోని వివిధ కార్మిక సంఘాలైన ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్, స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ నాయకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ఇటీవల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యూనియన్ నాయకులతో జరిపిన చర్చల నేపథ్యంలో.. తమకు ఎన్నికల కంటే విలీనమే ప్రాధాన్యత అని టీజేఎంయూ ఇప్పటికే స్పష్టం చేసింది. వచ్చే నెల జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆర్టీసీ విలీనానికి సంబంధించిన 'అపాయింటెడ్ డేట్' ప్రకటించాలని హనుమంతు ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. విలీనం విషయంలో కాలయాపన చేయకుండా, ఉద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా మెరుగైన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో హనుమంతు ముదిరాజ్ వెంట రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోలి రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, జాయింట్ సెక్రటరీ పీకే మూర్తి, హైదరాబాద్ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, నల్గొండ రీజినల్ ప్రెసిడెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.'

# బ్రాహ్మణ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా పొన్నాడ సుబ్రహ్మణ్యం



**ఇబ్రహీంపట్నం (మే 07).జర్నలిస్ట్ డైరీ**
బ్రాహ్మణ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన పొన్నాడ సుబ్రహ్మణ్యం, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ, నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.
ఈ భేటీలో మహిళా ఏపీ కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ్ పడాల సంగీత, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి లిక్కి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పొన్నాడ సుబ్రహ్మణ్యంకు అభినందనలు తెలిపారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం...

**- ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి...**



**నాగారం, మే 7:-(జర్నలిస్ట్ డైరీ)**
ఉప్పల్ నియోజకవర్గం వెంకట్ రెడ్డి నగర్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలయ్య బాబు కురుమ వేసవిలో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీ నగర్ కాలనీలో బాలయ్య బాబు కురుమ ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన బాలయ్య బాబు ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. వెంకట్ రెడ్డి నగర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జలీల్ పాషా, సందీప్, భాస్కర్, ఉపేందర్ రెడ్డి, వంజరి అంజయ్య, చెంచులు, అంజయ్య, వెంకటేశ్వర్లు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ముంపు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

**-అన్ని ప్రధాన నాలాలలో పూడికతీత పనులు..**
**-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి...**



**నాగారం, మే 7:-(జర్నలిస్ట్ డైరీ)**
ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన నాలాలలో పూడికతీత పనులను చేపట్టినట్టు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా నాలాల పూడికతీత పనులను చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ పరిధిలో రూ.40 లక్షలతో నాలాల పూడికతీత పనులను గురువారం ఆయన మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని నాలాలలో పూడికతీత పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా వారు తెలిపారు. ఉప్పల్ డివిజన్ రూ.40 లక్షలతో శేషసాయి నగర్ నుండి నల్లచెరువు వరకు, కావేరి నగర్ కాలనీ నుండి నల్లచెరువు వరకు, రామంతాపూర్ టివి కాలనీ నుండి సత్యనగర్ కల్వర్ట్ వరకు నాలాల పూడికతీత పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాలాలలో పేరుకుపోయిన మురుగు, చెత్తను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సమస్యలను పరిష్కరించేందుకు ముందుకొస్తున్నందుకు మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, నరసయ్య, ప్రభాకర్, రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, వేణు, మహేశ్, సత్తిరెడ్డి, సోమరెడ్డి , జగన్ రెడ్డి, నాగేష్, రంగ రెడ్డి, గల్లయ్య, ఓబుల్ రెడ్డి, సంతోష్, సమ్మయ్య, శ్రీనివాస్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.'

# ఉప్పల్ నియోజకవర్గం లో డ్రైనేజీ తాగునీటి సమస్యలు పరిష్కరించాలి..

**- హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి కి ఎమ్మెల్యే బండారి వినతిపత్రం...**



**నాగారం, మే 7:- (జర్నలిస్ట్ డైరీ)**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చెర్లపల్లి ఐజీ కాలనీ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బి) మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసారు. 2009 సంవత్సరంలో జేఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సుమారు 1200 ఇళ్లు నిర్మించిన ఐజీ కాలనీలో అప్పట్లో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. దీనివల్ల మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని, ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారులను సంప్రదించినప్పటికీ శాఖల మధ్య బాధ్యతల విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐజీ కాలనీలో తక్షణమే కొత్త డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరగా వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ఈడి పంకజని కలవగా ఆమె త్వరలోనే పనులను పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యేకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాణిజ్య సముదాయానికి భూమిపూజ



**ఎలిగేడు, మే 7 (జర్నలిస్ట్ డైరీ)**
మండల కేంద్రంలోని శ్రీకోదండరామాలయం ముందు ప్రాంతంలో నూతన వాణిజ్య దుకాణాల సముదాయ నిర్మాణం కోసం గురువారం సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేశ్ ఆధ్వర్యంలో భూమిపూజ జరిగింది. ఈ నిర్మాణం ద్వారా ఆలయానికి ఆదాయం సమకూరుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు చింతకుంట మనోహర్ రావు, నరహరి సుధాకర్ రెడ్డి, తాటి పెల్లి రమేశ్ బాబు, రంగు శ్రీనివాస్, బూర్ల సత్యనారాయణ, నాగభూషణం, కట్ల శ్రీనివాస్, రాఘువేంద్ర చంద్రమౌళి, అనిల్, వెంకటేశ్, వేదపండితులు బ్రహ్మశ్రీ ఫణీ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అరుదైన శస్త్రచికిత్సతో యువతిని కాపాడిన కేర్ వైద్యులు

## -ప్యాంక్రియాస్ కోల్పోతే జీవితాంతం ఇన్సులిన్ భయం



హైదరాబాద్, మే 07 (జర్నలిస్ట్ డైరీ)
ఇబ్రహీంపట్నం చెందిన 33 ఏళ్ల సుస్మితకు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్యాంక్రియాస్‌ను కాపాడుతూ ట్యూమర్‌ను విజయవంతంగా తొలగించినట్లు కేర్ హాస్పిటల్స్, మలక్‌పేట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్, సర్జికల్ గాస్ట్రోఎంటెరోలోజి, రోబోటిక్ శస్త్రచికిత్స విభాగాధిపతి డాక్టర్ భూపతి రాజేంద్ర ప్రసాద్, నేతృత్వంలో వైద్య బృందం ల్యాపరోస్కోపిక్ సెంట్రల్ ప్యాంక్రియాటెక్టమీ అనే క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిందని తెలిపారు. తర్వాత రూక్స్-ఎన్-వై ప్యాంక్రియాటికో జెజునోస్టమీ ద్వారా అవయవాన్ని పునర్నిర్మించారని తెలిపారు. రోగి త్వరగా కోలుకుని ఐదు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ముఖ్యంగా జీవితాంతం మధుమేహం లేదా జీర్ణ సమస్యల ప్రమాదం లేకుండా బయటపడటం ఈ కేసులో ప్రధాన విజయం అన్నారు.

# బీజేవైఎం ప్రెసిడెంట్ గణేష్ ను పరామర్శించిన కొమరయ్య





హైదరాబాద్, మే 07 (జర్నలిస్ట్ డైరీ)
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో గురువారం జరిగిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే గారి తండ్రి కుండే మల్లేశ్ దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం గణేశ్ తో పాటు ఆయన కుటుంబసభ్యులను మల్క కొమరయ్య పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ఆర్మీ మేజర్ గా పరిచయం.. యూకే లో ఉద్యోగాలంటూ మోసం..

హైదరాబాద్
మే 07 (జర్నలిస్ట్ డైరీ)



ఓ యువకుడు నుండి 35 లక్షలు కాజేసిన తండ్రి కొడుకులు...
ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు... హైదరాబాద్ అంబర్ పేట్ కి చెందిన ఏ చంద్రశేఖర్ అనే యువకుడ్ని మోసం చేసిన తండ్రి కొడుకులు.. ఆర్మీలో మేజర్ అంటూ నమ్మించి యూకే లో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు కాజేసిన చీటర్స్.. యువకుడి వద్ద నుండి విడతల వారిగా 35.50 లక్షల రూపాయలు కాజేసి మోసం చేశారు..హైదరాబాద్ అబ్దుల్లాపూర్ మెట్ కి చెందిన కొడాలి శ్రీ సాయి అలియాస్ కార్తీక్.. అతని తండ్రి కొడాలి రవికుమార్ ఇద్దరూ కలిసి మోసం చేసినట్లు గుర్తించిన పోలీసులు..డబ్బు చెల్లించినానంతరం ఉద్యోగం.. వీసా.. టికెట్లు. ఇవ్వకుండా మోసం చేసినట్లు బాధితుడి ఫిర్యాదు..నిందితుడు కార్తీక్ ఆర్మీ మేజర్ గా తప్పుడు పరిచయం చేసుకొని..వివిధ శాఖలో మంచి పరిచయాలు ఉన్నాయని నమ్మించి.. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానంటూ మోసం చేసినట్టు గుర్తించిన పోలీసులు.. తండ్రి రవికుమార్ హైదరాబాదులో అరెస్ట్ చేయగా...ప్రధాన నిందితుడు శ్రీ సాయి గోవాలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు..గోవాలో నిందితుడిని అరెస్ట్ చేసి.. వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్స్.. సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్న పోలీసులు..తండ్రి కొడుకులైన ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు..

# మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రిలో సదరం ధ్రువపత్రాల జారీ..

## - దివ్యాంగులకు తేదీల వారీగా సర్టిఫికెట్ల జారీ...




నాగారం, మే 7(జర్నలిస్ట్ డైరీ):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో దివ్యాంగులకు అవసరమైన సదరం ధ్రువపత్రాల జారీ ప్రక్రియను మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రిలో అధికారులు ప్రారంభించారు. ఈ నెల 28 వరకు ప్రత్యేకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ముందుగానే మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని, కేటాయించిన తేదీ, సమయానికి ఆస్పత్రికి హాజరుకావాలని సూచించారు.సదరం ధ్రువపత్రాల కోసం వచ్చే వారు ఉస్మానియా, నిమ్స్, ఎర్రగడ్డ, బోయిన్పల్లి, సరోజినీ దేవి, కోఠి ఆస్పత్రుల నుంచి ఇటీవల పొందిన వైద్య నివేదికలు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. అదనంగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్లాట్ పొందిన వారు ఉదయం 9 గంటలకే ఆస్పత్రికి చేరుకోవాలని సూచించారు.విభిన్న వైకల్యాల ఆధారంగా ప్రత్యేక తేదీల్లో సదరం ధ్రువపత్రాల జారీ చేపడుతున్నారు. వినికిడి లోపం ఉన్న వారికి మే 12, 19, 26 తేదీల్లో రోజుకు 50 మందికి ధ్రువపత్రాలు అందజేయనున్నారు. అవయవ వైకల్యం ఉన్నవారికి మే 7, 14, 21, 28 తేదీల్లో రోజుకు 130 మందికి సేవలు అందించనున్నారు. మానసిక దివ్యాంగులకు మే 16, 23 తేదీల్లో రోజుకు 60 మందికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.
దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేసుకునేలా ప్రత్యేక కౌంటర్లు, వైద్య బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అవసరమైన పత్రాలు పూర్తి స్థాయిలో తీసుకురాకపోతే ధ్రువపత్రాల జారీ ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

# ఇదేమి ప్రజా పాలన!

**-ముగ్గురు మంత్రులు జిల్లాకు లాభమా? శాపమా?...**
**-రైతుల రోడ్డు ఎక్కుతుంటే రైతు వారోత్సవాలా...**
**-పంటలు కొనకుండా పండుగలేలా..?**
**కళ్ళాల్లోనే ధాన్యం కుప్పలు**
**- ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూన్న బొంతు**

తల్లాడ మే 7,(జర్నలిస్ట్ డైరీ)
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో తెల్లారితే ఏ సమస్య వస్తుందో అని ప్రజలు సమస్యలతో తలడిల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో పండుగలు చేసుకోటం సిగ్గుచేటుగా ఉందని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఒకవైపు రైతులు కోతలు పూర్తయి పండించిన ధాన్యం కళ్ళల్లో కుప్పలుగా




ఉండగా,రోజుకొకచోట అకాల వర్షం కురుస్తూ కంటికి కునుకు లేకుండా చేస్తుంటే రైతు కష్టాలు తీర్చాల్సిన ప్రభుత్వం వారోత్సవాలు పేరిట ఉత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లాకు చెందిన వారి ముగ్గురు మంత్రులుగా ఉండటం జిల్లా ప్రజలకు లాభమా? శాపమా? అర్థం కాని పరిస్థితి జిల్లా ప్రజలకు నెలకొందని ఆయన యద్దేవా చేశారు.క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పంటల కొనుగోళ్లలో సర్కార్ ఆలస్యం రైతులకు శాపంగా మారిందన్నారు .కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడం, మొదలుపెట్టిన చోట కొర్రీలు, కోతలతో జాప్యం చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 20 రోజుల నుంచి నెలరోజుల పాటు కల్లాల్లోనే రైతులు పడిగాపులు కాస్తున్నారని, తామంతా రోడ్లపై అరిగోస పడుతుంటే.. ఇదే సమయంలో పండుగలెలా చేస్తారు అంటూ రైతులు మండిపడుతున్నారు. పంటలు కొనడం చేతగావడంలేదు గానీ.. పండుగలు చేయడానికి ఉత్సాహం చూపుతారా? అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నింటా నష్టాలు చవిచూస్తున్న రైతులు కష్టాలు,కన్నీళ్లతోనే ఉత్సవాల్లో పాల్గొనలా?అంటూ ఆయన ప్రశ్నించారు.ఇకనైనా ప్రభుత్వ పెద్దలు శీతల గదులు నుంచి బయటకు వచ్చి మండుతున్న ఎండల్లో రైతులు పడుతున్న కష్టాలపై స్పందించి పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం పార్టీ శాఖ అధ్యక్షుడు కట్టా దుర్గారావు,పార్టీ నాయకులు ఐలూరి రామిరెడ్డి,కట్టా కృష్ణారావు,దూల పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం"

**- చెన్నూర్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ**

మంచిర్యాల జిల్లా మే 7,(జర్నలిస్ట్ డైరీ)
దేశానికి వెన్నెముక అయిన రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, ఆరుగాలం కష్టించి పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. గురువారం చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, అన్నదాతలకు ఎలాంటి నష్టం కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు, ఇతర రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఉన్నా, జిల్లాలో రోజుకు 150 లారీల ధాన్యం తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, కలెక్టర్ ఆలోచన మేరకు గోదాములను అద్దెకు తీసుకుని ధాన్యం నిల్వకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీలతో ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తున్నామని,



ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తామన్నారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోలు, రవాణా కొనసాగిస్తున్నామని, హమాలీల కొరత లేకుండా చూస్తున్నామన్నారు. జిల్లాలో 1.83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా వేశామని, అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతినకుండా గోదాముల్లో నిల్వ చేస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్లతో పట్టణ అభివృద్ధిపై సమీక్షించారు. అంతర్గత రోడ్లు, మురుగు కాలువల పనులు వేగవంతం చేసి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రాధాన్యత ఇస్తామని, స్థలం కోల్పోయిన వారికి టీడీఆర్‌లో వెసులుబాటు కల్పిస్తామని, అనవసర పుకార్లు నమ్మవద్దని సూచించారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ వినయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములే విద్యుత్ కేంద్రాలు




**ఆమనగల్లు, మే 07జర్నలిస్టు డైరీ**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి డివిజన్ స్థాయి వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాల అనుసంధానం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అనిలా వవిల్ల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని మోడల్ సోలార్ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా అదనపు ఆదాయం పొందేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందని తెలిపారు. పీఎం కుసుమ్–ఎ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి, అవసరానికి మించి మిగిలిన విద్యుత్ను ప్రభుత్వానికి విక్రయించి ఆదాయం పొందవచ్చని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సబ్సిడీ కూడా అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోలార్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు విద్యుత్ శాఖ రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఒక కిలోమీటరు వరకు ఉచితంగా లైన్ సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు. సరైన కెపాసిటీ మోటార్ల వినియోగంతో విద్యుత్ ఆదా అవడంతో పాటు మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా పనిచేస్తాయని సూచించారు. వోల్టేజ్ నియంత్రణ కూడా సులభమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోందని గుర్తు చేసిన ఆమె, ప్రభుత్వ హాస్టళ్లు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు కూడా ఉచిత విద్యుత్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత మీటర్లు ఏర్పాటు చేసి, విద్యుత్ బిల్లులను పంచాయతీ ద్వారా చెల్లించే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి సోలార్ వినియోగం కీలకమని, భవిష్యత్తులో ప్రతి గ్రామం విద్యుత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కాగా నిజమైన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, ఏడిఏ కె. శోభా రాణి, విద్యుత్ శాఖ డిఈ గోపాలకృష్ణ, ఏడిఈ బాలకృష్ణ, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ గౌడ్, అరుణకుమారి, కవిత, రేణుకా చక్రవర్తిని, ట్రాన్స్కో ఏఈలు రమేష్, శంకర్, విజయ్, నరేందర్ డివిజన్ ఏఈలు, ట్రాన్స్కో శాఖా సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్లు పత్యనాయక్, మౌనిక, సత్యం డివిజన్ లోని మండలాల రైతులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ప్రభుత్వ ఆస్పత్రిలో దివ్యాంగులకు సర్టిఫికెట్ల జారీ ప్రారంభం





**మేడ్చల్-- మే 07జర్నలిస్టు డైరీ**
మల్కాజ్గిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో దివ్యాంగులకు సదరన్ సర్టిఫికేట్లు జారీ చేసే కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగనుంది.అర్హులైన దివ్యాంగులు మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఉస్మానియా, నిమ్స్, ఎర్రగడ్డ, బోయిన్పల్లి, సరోజినీ దేవి, కోటి ఆస్పత్రుల నుంచి ఇటీవల పొందిన మెడికల్ రిపోర్టులు, ఆధార్ జిరాక్స్, ఫోటోలు తీసుకువచ్చి ఉదయం 9 గంటలలోపు ఆస్పత్రికి చేరుకోవాలని తెలిపారు.

## ఉప్పల్లో పిల్లలకు జిమ్నాస్టిక్స్ శిక్షణ



**ఉప్పల్, మే 07జర్నలిస్టు డైరీ**
ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వేసవి శిబిరం జరుగుతోంది. ఇందులో భాగంగా పిల్లలకు నైపుణ్యం కలిగిన నిపుణులు జిమ్నాస్టిక్స్ శిక్షణ అందిస్తున్నారు.కేవలం 10--15 రోజుల్లోనే పిల్లలు జిమ్నాస్టిక్స్ నేర్చుకోవడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల పిల్లలు ఉదయం 6 గంటలలోపు శిక్షణకు హాజరుకావాలని ఇన్స్ట్రక్టర్ విగ్నేష్ యాదవ్ సూచించారు.

## ఏకలవ్య సీబీఎస్ఈ ఇంటర్ విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం



**వెల్దండ, మే 07జర్నలిస్టు డైరీ**
గుండాల ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి 11వ తరగతి ప్రవేశాల కోసం ఎస్టీ విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తులు ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు స్వీకరించబడతాయి. అవసరమైన ధృవపత్రాలతో సమర్పించాలని ప్రిన్సిపాల్ సుమన్ సూచించారు. బాలానగర్ ఏకలవ్య కళాశాలలో ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. కల్వకుర్తి కళాశాలలో బైపీసీ విభాగంలో 12, సీఈసీ విభాగంలో 22 సీట్లు అందుబాటులో ఉన్నాయి అని ఆయన పేర్కొన్నారు.

## అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**గంగాధర, మే 07జర్నలిస్టు డైరీ**
రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానంలో కరీంనగర్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు ఓదెల నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఘర్షకుర్తి గ్రామానికి చెందిన ఓదెల నరేష్, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా మేర కుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్గా సంఘ వెంకట్ రాజం, వైస్ చైర్మన్గా మాడిశెట్టి లక్ష్మీనారాయణ ఎన్నికైన సందర్భంగా వారి పేర్ల మీద పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. చైర్మన్, వైస్ చైర్మన్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తన సమస్యలు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు.విగ్రహ ప్రతిష్ట అనంతరం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామిరెడ్డి ని కలిసిన నాయకులు



**మాడుగుల, మే 07జర్నలిస్టు డైరీ**
తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామిరెడ్డి ని పలుగు తండా సర్పంచ్ పద్మ మహేందర్ నాయక్, పల్లె తండా సర్పంచ్ సరిత దేవిలాల్ నాయక్, ఆదివాసి కాంగ్రెస్ మండల చైర్మన్ కిషన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ అమనగంటి రాంరెడ్డి, వొంగురు శ్రీనివాస్ రెడ్డి, సాయిరెడ్డి, చౌకనపల్లి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ జ్యోతిరవినాయక్, మల్లేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు పంచాయతీ వ్యవహారాలపై చర్చించి, గ్రామీణ అభివృద్ధి దిశగా మార్గదర్శకత్వం కోరారు.

## సింగిల్ విండో చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన జూపల్లి భాస్కరరావు



**వెల్దండ, మే 07జర్నలిస్టు డైరీ**
హైకోర్టు ఆదేశాల మేరకు వెల్దండ సింగిల్ విండో చైర్మన్గా జూపల్లి భాస్కరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.వైస్ చైర్మన్గా రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లుగా మట్ట వెంకటయ్య గౌడ్, రాఘవేందర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, నాగులు నాయక్, గండయ్య సంతోష పదవులు చేపట్టారు. కొత్త పాలకవర్గం ఏర్పాటయ్యే వరకు వీరంతా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఇల్లంతకుంట/ మల్యారు మే 07జర్నలిస్టు డైరీ**
ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇల్లంతకుంట, మల్యారు తండాలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రయాణికులకు చల్లని మజ్జిగ అందజేశారు. మండల యువజన సంఘాల నాయకులు, సేవా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అక్కనపేట మండలం మల్యారు తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు, ఐకేపీ సెంటర్లో పనిచేస్తున్న హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మండుటెండల్లో శ్రమిస్తున్న కార్మికుల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కూలీలు అభినందించారు.వేసవి తీవ్రతలో ప్రజలకు ఉపశమనం కలిగించే మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి.

## ప్రజల అవసరాలే మా మొదటి ప్రాధాన్యత



**తలకొండపల్లి, మే 07జర్నలిస్టు డైరీ**
ప్రజల అవసరాలే మా మొదటి లక్ష్యమని, వాటిని తీర్చడమే మా కర్తవ్యమని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తెలిపారు.ఎండాకాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ ప్రజల కోరిక మేరకు కొత్త బోర్ వేయడం జరిగిందని ఆయన చెప్పారు. మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం పాలకవర్గానికి ఎంతో సంతృప్తి కలిగిస్తోందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్, మాజీ సర్పంచ్లు లలిత, జ్యోత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు మల్లీశ్వరి, జంగయ్య, పోతుగంటి కుమార్, ఇట్టామోని వెంకటేష్, అలివేల, అంజయ్య, ఇట్టామోని లత, మల్లేష్, తుమ్మ ప్రేమలత, నర్సింహా, నాయిని లక్ష్మికాంత్, పెరుమాళ్ళ జంగయ్య, కటికల లింగం, దోమ మనోహర్ రెడ్డి, కారోబార్ శేఖర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## వివాదాల్లో ఉన్న మిల్లుకు ధాన్యం కేటాయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**పెద్దపల్లి, మే 07జర్నలిస్టు డైరీ**
పెద్దబొంకూరులోని సాయి గణేష్ ఇండస్ట్రీస్ మిల్లుకు నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం కేటాయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని భాగస్వామి ఎల్లెంకి సుధాకర్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, మిల్లులో తొమ్మిది మంది భాగస్వాములు ఉన్నప్పటికీ ఆర్థిక, వ్యాపార లావాదేవీలపై వివాదాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మేనేజింగ్ పార్టనర్లు మరణించిన తర్వాత బ్యాంకు ఖాతాలు నిలిపివేయబడినప్పటికీ, మరో



భాగస్వామి ఎల్లెంకి దివాకర్ నకిలీ పత్రాలు సృష్టించి మిల్లును నిర్వహిస్తున్నారని ఆరోపించారు. భాగస్వాముల అంగీకారం లేకుండా ధాన్యం కేటాయించడం చట్ట విరుద్ధమని, అధికారులు దివాకర్తో కుమ్మక్కై నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. తమకు తెలియకుండా కేటాయించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మితే ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సుధాకర్ డిమాండ్ చేశారు.మీకు కావాలంటే నేను ధాన్యం కేటాయింపు, మిల్లుల వివాదాలు, లేదా పౌర సరఫరాల శాఖ అంశాలను మరింత వివరంగా చెప్పగలను.

